పౌర సేవలు గురించి ప్రజలకు సేవలందించాలి : జేసీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ప్రజలకు అందించే పౌర సేవలు గురించి ప్రభుత్వం అనునిత్యం ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నందున అత్యంత జాగ్రత్తగా సేవలను అందించాలని సంబంధిత అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ సూచించారు.మంగళవారం తిక్కన ప్రాంగణంలో రీ సర్వే, డిజిటలైజేషన్, నోషనల్ ఖాతాలు, నీటి తీరువా పన్ను వసూలు, సిటిజన్ సర్వీసెస్ తదితర రెవిన్యూ సంబంధిత విషయాలపై ఆత్మకూరు డివిజన్ తహసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో రీసర్వే పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా రెవిన్యూ రికార్డులన్నింటినీ డిజిటలైజేషన్ చేసే ప్రక్రియ సజావుగా జరిగేలా ముందుగా అందుబాటులో ఉన్న రికార్డుల జాబితా తయారు చేయాలన్నారు. ఆత్మకూరు డివిజన్ లో మొత్తం 26,252 నోషనల్ ఖాతాలున్నాయని వాటిలో 449 ఖాతాలను సాధారణ ఖాతాలుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే రైతుల వద్ద నుండి నీటి తీరువా పన్నును వసూలు చేయాలని, పన్ను చెల్లించకపోతే ఆయకట్టు విస్తీర్ణ కొలతల్లో తేడాలు వచ్చే అవకాశం ఉందని రైతులకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే వివిధ రకాల పౌర సేవలు పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయన్నారు. పౌర సేవలకు సంబంధించి ఆయా లబ్ధిదారులకు నేరుగా ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజాభిప్రాయం సేకరిస్తున్నారన్నారు. అర్జీలపరిష్కారంలో ఫిర్యాదులకు ఆస్కారంలేకుండాతగుజాగ్రత్తలువహించాలన్నారు.సమావేశంలో డిఆర్వో ఉదయభాస్కరరావు, ఆర్డిఓ పావని, సర్వేఎడి నాగశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



బుధవారం 07, మే -2025 4 పేజీలు

సోషల్ వెల్ఫేర్ హాస్టల్ మరమ్మతులు

వేగవంతం చేయాలి : కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలో సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల మరమ్మతు పనులు ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల మరమ్మతులు, ఈ ఏడాది పదోతరగతి ఫలితాలు, అడ్మిషన్లపై జిల్లాలోని హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, వార్డెన్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 64 హాస్టళ్లలో శ్లాబు, గోడల మరమ్మతులు, ఎలక్ట్రికల్, నీటిసరఫరా, కిటికిలు, తలుపుల మరమ్మతులు మొదలైన అత్యవసర పనులు చేపట్టేందుకు ప్రభుత్వం9.32 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. పంచాయతీరాజ్‌శాఖకు 34,ఆర్అండ్‌బి శాఖకు 30 హాస్టళ్లను కేటాయించి త్వరగా పనులు పూర్తిచేయాలని ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. వేసవిసెలవుల అనంతరం విద్యార్థులందరూ హాస్టళ్లకు తిరిగి వచ్చేలోగా ఈ పనులన్నీ పూర్తికావాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని వసతులు కలిగి వున్న హాస్టళ్లలో నూటికి నూరుశాతం విద్యార్థులు చేరేలా ప్రత్యేక దృష్టిపెట్టాలని ఎఎస్‌డబ్ల్యుఓలకు సూచించారు. హాస్టళ్లలో నూటికి నూరుశాతం సీట్లు భర్తీ అయ్యేలా ఎఎస్‌డబ్ల్యుఓలు, వార్డెన్లు ప్రత్యేక యాక్షన్‌ప్లాన్‌తో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించి ఎక్కువ మంది విద్యార్థులు హాస్టళ్లలో చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. సరైన వసతులు లేక తక్కువ విద్యార్థులున్న హాస్టళ్లను సమీపంలో మెరుగైన వసతులు కలిగివున్న హాస్టళ్లతో అనుసంధానించాలని సూచించారు. జిల్లాలో సోషల్‌వెల్ఫేర్ హాస్టళ్లకు ప్రభుత్వం నిర్దేశించిన 5900 విద్యార్థుల సంఖ్యకు తక్కువ కాకుండా పూర్తిస్థాయిలో భర్తీ అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో ఈ ఏడాది సాధించిన పదోతరగతి ఫలితాలపై కలెక్టర్ ఆనంద్ సమీక్షించారు. కొన్ని హాస్టళ్లలో తక్కువ ఉత్తీర్ణతశాతం సాధించడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫలితాలు తగ్గడానికి గల కారణాలను తెలుసుకున్నారు. వచ్చే విద్యాసంవత్సరం మొదటినెల నుంచే విద్యార్థులపై పూర్థిస్థాయిలో పర్యవేక్షణ ఉంచాలని, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను అంచనా వేయాలన్నారు.సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులకు వారికి అర్థమయ్యేలా ముందు నుంచే మెరుగైన బోధన అందించడం ద్వారా సత్ఫలితాలు సాధించవచ్చని, హాస్టల్ పిల్లలను మన ఇంట్లో పిల్లలవలె భావించి వారి ఉన్నతికి కృషి చేయాలని కలెక్టర్ ఉద్బోధించారు. ఫెయిల్కైన విద్యార్థులందరూ టెన్త్ సప్లమెంటరీ పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధపెట్టాలని ఎఎస్‌డబ్ల్యుఓలకు సూచించారు. ట్యూషన్లు పెట్టి సబ్జెక్టులవారీగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శోభారాణి, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులు జి. రామకృష్ణ ప్రసాద్, సుబ్బరాజు, హాస్టళ్ల సంక్షేమ అధికారులు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

కండలేరు జలాశయం నుండి చెన్నైకు తాగునీరు విడుదల

విశాలాంధ్ర–రాపూరు:రాపూరు మండలంలోని కండలేరు జలాశయం (తెలుగు గంగ డ్యామ్)కు సంబంధించిన హెడ్ రెగ్యులేటర్ వద్ద నున్న పవర్ ప్లాంట్ ద్వారా చెన్నై తాగు నీటీ అవసరాలకు 500 క్యూ సిక్ నీటిని విడుదల చేశారు. ఎస్ఈ ఎన్.రాధా కృష్ణారెడ్డి, ఈఈ పి.విజయ కుమార్ రెడ్డి, ఈఈ రాధాకృష్ణ మూర్తి, ఈఈ జి.రామచంద్ర మూర్తి, డిఈఈ ఎం.రేవతి, ఏఈ తిరుమలయ్య,ఏఈఈ అనిల్ బాబుతో కలసి వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పూజాకార్యక్రమాన్ని నిర్వహించారు. చెన్నై తాగునీటి అవసరాలకు, నెల్లూరు, తిరుపతి జిల్లాలోని రైతులకు రెండవ పంట నిమిత్తం సాగు నీటిని కండలేరు జలాశయంకు సంబంధించిన హెడ్ రెగ్యులేటర్ వద్ద నున్న పవర్ ప్లాంట్ ద్వారా 500 క్యూసెక్స్ నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ 2వ పంటకు నీళ్ళు వదలడం ఇదె మొదటి సారి అని వర్షాలు పడడం తో తెలుగు దేశం ప్రభుత్వ కావడం రైతులు ఇబ్బందులు తెలిసిన ప్రభుత్వం కావున కండలేరు డ్యామ్‌లో 55 టిఎంసి లు వుండగా ప్రస్తుత్ 36 టిఎంసి వుండటంతో రెండవ పంటకు నీరివ్వడం జరుగుతుందన్నారు. రాపూరు పెద్ద చెరువు రిజర్వాయర్ చేయాలని దానికి రూ.570 కోట్లుకు అంచనావేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు తెలిపినట్లు వివరించారు. దీని వలన 30 వేల ఎకరాలకు సాగునీరు అందించ వచ్చునని తెలిపారు. కాళహస్తి, నాయుడు పేట, సూళ్లూరుపేట, తిరుపతి, వేంకటగిరి మండల గ్రామాలకు సాగునీరు అందించేందుకు సంబంధిత అధికారులు స్పందించడంతో నీటి విడుదల చేసినట్లు తెలిపారు. చెన్నైకు 5 టిఎంసిల తాగు నీరు ఇవ్వాలని, 1.8 టిఎంసిలు ఈ ప్రాంతం వాసులు వాడుకోనె విధంగా నీటిని విడుదల చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజక వర్గ బిజెపి ఇన్చార్జి ఎస్ఎస్ ఆర్ నాయుడు,మండల నాయకులు నల్లవడ్ల వెంకట రమణారెడ్డి,మండల టిడిపి అధ్యక్షులు దందొాలు వేంకటేశ్వర రెడ్డి, మూరం రెడ్డి మధుసూధన రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు దూడల పెంచలయ్య, నాయకులు, తెలుగుగంగ అధికారులు పాల్గొన్నారు.

జనార్ధన్ రెడ్డి కాలనీలో పోలీసుల చర్యలపై సరికాదు : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సంతపేట సిపిఐ ఆఫీస్ వద్ద విలేకరుల సమావేశంజరిగింది.ఈసమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మున్న మాట్లాడుతూ వెంకటేశ్వర జనాత్ రెడ్డి కాలనీ 54 డివిజన్ 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో సీఐ లేని సందర్భం దారిదోపిడికి పోలీసులు దాడులకు పాల్పడుతున్నారు. నిన్న సాయంత్రం ఆత్మకూరు బస్టాండ్ నుండి ఒక డ్రైవర్ వాసుదేవ రెడ్డి వ్యక్తి వస్తుంటే ఇద్దరు కానిస్టేబుల్ లో బండి ఆపి కాయితాలు చెక్ చేసి ఇన్సూరెన్స్ లేదు 5000 కట్టమని బెదిరించారు అతను నేను కార్మికుడిని నాకు రోజుకి 500 బేటా ఇస్తారు. నేను ఫలానా ఏరియాలో ఉండేది అని చెప్పంగా నువ్వు ఎవరైతే మాకు ఏంది అని చెప్పి హేళనగా మాట్లాడి వాసుదేవ రెడ్డి జగన్మోహన్ రెడ్డి అని మాట్లాడి నీ మొహం చూస్తే చూస్తే రెడ్డి లాగా లేవే నువ్వు అని చెప్పి బెదిరించి కొట్టి 500 రూపాయలు తీసుకొని గంటసేపు రోడ్డుపైన ఆపేసి పంపియడం జరిగింది. మొన్న రాత్రి జనార్ధన్ రెడ్డి కాలనీ మసీద్ సెంటర్ వద్ద ఒక వ్యక్తిపై ఆటో తీసుకొచ్చి గుద్దేయడం జరిగింది. ఏందిరా అబ్బాయి చూసి కాదా వచ్చేవంటే ఆటో దిగి ఏందిరా నా కొడకా అని బూతులు మాట్లాడి అతని పైన దాడిని ప్రయత్నిస్తే అక్కడ స్థానికులు అడ్డుకొని నచ్చజెప్పి పంపు తుంటే అక్కడున్న టూ టౌన్ కానిస్టేబుల్ చాలా ఎంత సర్ది చెప్పినా వినకుండా రాళ్లతో కర్రలతో దాడిని ప్రయత్నించాడని టూ టౌన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి సర్దార్ఎస్ఐకి వాళ్ళు తాగేసి నా పైకి దాడికి వచ్చారు. కత్తులతో రాళ్లతో కర్రలతో దాడి చేసే పరిస్థితిలో ఉన్నారు. కొంచెం దీనిపైన మీరు దృష్టి పెట్టి నాకు న్యాయం చేయాలని కోరితే ఎస్ ఐ బూతులు మాట్లాడుతూ ఆ కాలనీ బతుకు అంతే మీ బతుకు అంతే అని అడగడం జరిగింది అదేంది సార్ చేసిన వాళ్లని అడగండి మాములను కాదు మేమైతే ఏం

2

కూటమి ప్రభుత్వం రూ.11వేల కోట్ల భారీ కుంభకోణం :ఎమ్మెల్సీచంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:కూటమి ప్రభుత్వం రూ.11వేల కోట్ల భారీ కుంభకోణం జరిగిందని ఎమ్మెల్సీచంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. నెల్లూరు వైసీపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 11 నెలలకే భారీ వ్యతిరేకతను మూట కట్టుకుందన్నారు.అధికారం చేపట్టిన నాటి నుంచి 11 నెలల్లో వరుస స్కామ్‌లతో.. టిడిపి నేతలు దోచుకోవడం మొదలెట్టారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయమని వైసిపి నేతలు ప్రశ్నిస్తుంటే.. కేసుల పేరుతో..వారి నోరు నొక్కేస్తున్నారని అన్నారు.కుటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ల్యాండ్,ఇసుక,లిక్కర్, సిలికా, ను టిడిపి నేతలు అడ్డగోలుగా దోచుకుంటూ వేల కోట్ల రూపాయల అక్రమార్జనే ద్యేయంగా చెలరేగిపోతున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో 11 వేల కోట్ల అక్రమాలకు తెరలేపిందన్నారు.2025 మే 4 వ తేది ఏపీ విద్యుత్ శాఖ అధికారులు యాక్సిస్ కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందమేఈ అవినీతికి బీజమన్నారు అన్నారు. ఇది భారతదేశంలో అతి పెద్ద స్కాం అన్నారు.గత వైసిపి ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీ వద్ద యూనిట్ విద్యుత్ ను 2.49 పైసలకు వైసీపీ ప్రభుత్వం కొనుగోలు చేస్తే దాన్ని లక్ష కోట్ల కుంభకోణమని టిడిపి నేతలు నిందలు వేశారు. ఈరోజు టిడిపి ప్రభుత్వం యాక్సిస్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకొని యూనిట్ విద్యుత్తును 4.60 పైసలకు కొనుగోలు చేసి పేద ప్రజలపై 11 వేల కోట్ల అదనపు భారం వేసింది అన్నారు. ప్రభుత్వంలోకి రాకముందు చంద్రబాబు విద్యుత్ ఛార్జీలు పెంచబోము తగ్గిస్తాము.. అవసరమైతే తగ్గిస్తామని చెప్పిఈరోజు ప్రజల మీదే భారం మోపుతున్నారని అన్నారు.ఈరోజు కూటమి నేతలు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. పేదలపై విద్యుత్ సర్ చార్జీల పేరుతో ఇప్పటికే 15 వేల కోట్ల రూపాయలు వసులు చేస్తున్నారని మండిపడ్డారు. ఈరోజు కూటమి ప్రభుత్వం 4. 60 రూపాయలకు విద్యుత్ కొనుగోలు చేసి 25సంవత్సరాలకు ఒప్పందం చేస్తుందనిదీంతో రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి రైతులకు పగటిపూట తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని లక్ష్యంతో 7000 మెగావాట్ల విద్యుత్‌ను 2.49 పైసలు అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి 25 సంవత్సరాలకు అగ్రిమెంట్ కుదుర్చుకున్నారని తెలియజేశారు. ఇంత మంచి ఒప్పందాన్ని కుదుర్చుకున్న జగన్మోహన్ రెడ్డిని అభినందించాల్సింది పోయిచంద్రబాబు దుష్ప్రచారానికి పాల్పడుతున్నారు. ఇప్పుడు టిడిపి ప్రభుత్వం యాక్సిస్ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని విద్యుత్ సంస్థలు ఎక్కడ వ్యతిరేకిస్తారో అన్న.. భావనతో టిడిపి ప్రభుత్వం 108 సెక్షన్ ను తీసుకువచ్చి దీన్ని కచ్చితంగా అమలు చేయాలని నిర్ణయించిందన్నారు.ఇది 11 వేల కోట్ల అతిపెద్ద కుంభకోణమని.. దుయ్యబట్టారు.

మద్యం మాఫియా:ఈ రోజు 24 గంటలు 365 రోజులు మద్యం బెల్ట్ షాపులు, పెరిగిపోయి.మద్యం షాపుల్లో పరిమిట్ రూములు ఏర్పాటు చేసి.. సమయం సందర్భం లేకుండా విచ్చలవిడిగా..24 గంటలు మద్యాన్ని సరఫరా చేస్తూ.. ఏపీని మద్య ఆంధ్ర ప్రదేశ్ గా మారుస్తున్నారని ఆరోపించారు. మద్యం మహమ్మారి కారణంగా పేద ప్రజలు అప్పుల ఊబిలో

2

జనార్ధన్ రెడ్డి కాలనీలో పోలీసుల చర్యలపై సరికాదు : ఏఐవైఎఫ్

మొదటి పేజీ తరువాయి)

చేయ లేదు మీరు విచారించి కేసు కట్టమని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి ఆ వైన్ షాప్ మీరే తీసేయండి అక్కడ నుంచి అని చెప్పడం జరిగింది. తాగి తిరుగుతున్నారు అంటే మీరు వచ్చి మందలిస్తారు అనుకుంటే మీరు ఈ విధంగా చెబుతున్నారు. నిర్లక్ష్యంగా చెప్పి కేసు కూడా కట్టకుండా నేను మాట్లాడి పిలుస్తాం ఫోన్ చేసి చెప్పడం జరిగింది. ఇక్కడ విచ్చలవిడిగా ఎక్కడంటే అక్కడ గంజాయ్ మత్తు పదార్థాలు తాగుతున్నారు. మీరు దానిపైన కొంచెం దృష్టి పెట్టండి అని చెప్తే మీరే పోయి ఆ బార్ తీసేయండి అని ఎస్ఐ చెప్పడం జరిగింది... దయచేసి పై అధికారులు దీనిపైన స్పందించి 54 డివిజన్ లోని ప్రజలను ఆదుకోవాల్సిందిగా కోరుకుంటున్నాం. నైట్ టైంలో రోడ్ల పైన ఆపి ఆటో డ్రైవర్లను కొట్టి డబ్బులు లాక్కుంటున్నారు. గంజాయి బ్యాచ్ అంతేకాకుండా ఈ జగన్నాలేవుట్, మసీద్ వెనకాల ప్రాంతాల్లో కొంతమంది తాగి మందు బాటిల్ రోడ్డు పైన పగలగొట్టడం అక్కడ ప్రజలను ఇబ్బందులుపాడుతున్నారు.ఇక్కడ నైట్ పూట ఆటోలు ఎక్కాలన్న ఆడోళ్ళు భయపడే పరిస్థితి ఉంది, ఆటోలో కత్తులు పెట్టుకుని తిరుగుతున్నారు దీనిపైన టౌన్ డిఎస్పి పై అధికారులు పట్టించుకోని ఈ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని చెప్పి కోరుకుంటున్నాం లేని పక్షాన 2టౌన్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేస్తామని చెప్పి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాసుదేవ రెడ్డి సయ్యు సర్దార్ నగర అధ్యక్షులు గౌస్ బాషా షాజహాన్ పాల్గొన్నారు.

భారీ కుంభకోణం :ఎమ్మెల్సీచంద్రశేఖర్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి)

కూరుకుపోయి.. కుటుంబ కలహాలు ఏర్పడి.. అల్లాడిపోతున్నారని అన్నారు.కేవలం నాలుగైదు నెలల్లోనేనెల్లూరులో 20 మర్డర్లు జరిగాయన్నారు. నెల్లూరులో మరోపక్క మైనింగ్మాఫియాకూడారెచ్చిపోతుందన్నారుఒక్క ఇసుక లారీని పట్టుకుంటే.లక్ష రూపాయలు బహుమతి ఇస్తా అన్న మంత్రిటిడిపి నేత కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి3 లారీలను పట్టుకున్నారు కదాఆ విషయం మంత్రికి గుర్తులేదా అని ప్రశ్నించారు.

అమరావతి కాంట్రాక్ట్ సిండికేట్ : అమరావతిలో కూడా రాజధాని పేరిట 15 వేల కోట్ల రూపాయలు విడుదల చేస్తే.. 8% 1200 కోట్లు కమిషన్ల రూపంలో కూటమి నేతలు దోచుకున్నారని మండిపడ్డారు.

ఊర్సా కుంభకోణం: ఉర్స భూ కుంభకోణం ఈమధ్య వార్తల్లోకి ఎక్కిందన్నారు. ఈ ఉర్సా భూకంభకోణం 3 వేల ఎకరాల భూమిని..కూటమి ప్రభుత్వం ఎకరా 99 పైసలకు అప్పనంగా కట్టబెట్టి.. ముడుపులుదండుకున్నారనిదుయ్యబడ్డారు.అమరావతి ల్యాండ్ కుంభకోణం: కూటమినేతలు రాజధాని పేరుతో77 వేల ఎకరాలను సేకరించిరాజధాని లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇక బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీకి.ఇచ్చే పథకాల్లో కూడా అవినీతి చోటు చేసుకుంటుంది అన్నారు.

బీసీ మహిళల కుట్టు మిషన్ల కుంబకోణం: బీసీలకు సంబంధించిలక్ష మందికి కుట్టుశిక్షణ, మిషన్ అందించేందుకు230 కోట్లలెక్కల్లోచూపి170కోట్లుదోచుకున్నారన్నారు. టిడిపి నేతలు ఈరోజు వారి వద్ద పనిచేస్తున్న వారికి స్కాములు పేరుతో దోచిపెడుతున్నారని మండిపడ్డారు. ఇదేమిటని ప్రశ్నిస్తున్న వైసీపీ నేతలపై తప్పుడు కేసులు బనాయించివారిని అణిచివేయాలని చూస్తున్నారని అన్నారు.కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా విద్యుత్ ఒప్పందానికి ఉపసంహరించుకొని ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని.. లేదంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దీనిపై న్యాయపోరాటం చేస్తుందని అన్నారు.

ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లి నిర్మల, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున,జంగం సెల్ రాష్ట్ర అధ్యక్షులు వావిలేటి ప్రసన్న, కార్పొరేటర్లు కరిముల్లా, నీలి రాఘవరావు,కామాక్షి దేవి, జయలక్ష్మి, మాజీ ఏఎంసీ చైర్మన్ పేర్నేటి కోటేశ్వర రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, వైసిపి యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరాలతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

నేరాల నియంత్రణకు కట్టడి- డీఎస్పీ బాల సుబ్రమణ్యం

విశాలాంధ్ర-కందుకూరు : నెల్లూరు జిల్లా పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలు ట్రాఫిక్, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ మరియు ఇతర పోలీస్ అవసరాల కోసం ఇండో సోల్ కంపెనీ వారు నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ సూచనలతో కందుకూరు డిఎస్పి కార్యాలయంలో డీఎస్పీ బాల సుబ్రమణ్యంకి అత్యాధునిక సాంకేతికతతో కూడిన డ్రోన్ కెమెరాను అందచేశారు. నెల్లూరు జిల్లాలో కందుకూరు డివిజన్ పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో ఒక డ్రోన్‌ను బహుకరించడం అభినందనీయమని డీఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్ ను గుడ్లూరు సర్కిల్ ఆఫీస్ కు డీఎస్పీ అందచేశారు. కందుకూరు డిఎస్పి మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం నేరాల నియంత్రణలో, శాంతిభద్రతల పరిరక్షణలో మరియు అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సిబ్బందికి ఎంతో ఉపయోగపడుతుందని, ఈ డ్రోన్ కెమెరా అధిక రిజల్యూషన్ కలిగిన చిత్రాలు మరియు వీడియోలను తీయగలదని, దీని ద్వారా విస్తృతమైన ప్రాంతాలను నిఘా ఉంచడానికి, నేరస్థలాలను పరిశీలించడానికి మరియు ట్రాఫిక్ ను పర్యవేక్షించడానికి వీలవుతుందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలకు అవకాశం ఉన్న శివారు/నివాసిత ప్రాంతాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగానే గుర్తించి అక్కడకు డ్రోన్లను పంపి నిఘా ఏర్పాటుచేశామన్నారు. వీవీఐపీలు, వీఐపీల బందోబస్తుల్లోనూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాల సాయంతో పర్యవేక్షిస్తున్నామన్నారు. ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాలు ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు వీటిని వినియోగిస్తున్నట్లు తెలియజేశారు. పోలీసుల సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుస్తుందన్నారు. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించటానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు సర్కిల్ సిఐ మంగ రావు మరియు ఎస్సై వెంకట్రావు ఇండో సోలార్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-కందుకూరు:పొగాకు రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆదుకోవాలని ఏఐకేఎస్ జాతీయ సమితి సభ్యులు కుర్రా వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ పరిధిలోని దుబగుంట దగ్గర ఉన్న పొగాకు వేలం కేంద్రమును మంగళవారం ఆయన సందర్శించి పొగాకు ధరలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొగాకు రైతులకు సరైన ధర కల్పించకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని ఆయన ఎద్దేవ చేశారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే రైతులకు న్యాయం చేస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని పట్టించుకోకపోవడం సరైన పద్ధతి కాదని ఆయన మండిపడ్డారు. పొగాకు కు సరైన ధర రాకపోవడంతో రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొంటుందని గతంలో అటువంటి పరిస్థితులు ఉన్నాయని మరల రైతులకు అలాంటి పరిస్థితులు రాకుండా వారిని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పొగాకు కొనుగోలు చేసే కంపెనీలకు రైతులకు మధ్య మధ్యవర్తులు ఉండి రైతుల కష్టాన్ని కంపెనీలకు దారపోస్తున్నారని వారిని రైతులు నమ్మవద్దని ఆయన తెలిపారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. అయినా రైతులకు న్యాయం జరగకపోతే రైతులను సమీకరించి కార్యాచరణ రూపొందించుకొని ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కందుకూరులో ప్రస్తుత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సైతం ఉద్యమం ద్వారా కందుకూరికి తీసుకొచ్చిన చరిత్ర ఉందని అలాంటి పోరాటం తిరిగి కందుకూరులో జరగకుండా ఉండాలంటే రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వేలం కేంద్రమును సందర్శించిన వారిలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, నాయకులు యర్రంశెట్టి ఆనందమోహన్, చేవూరు దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

ప్రతిగిరిజనకాలనీకి ఒకసామాజిక భవనాన్ని నిర్మించాలి

విశాలాంధ్ర-బిట్రగుంట: నిరుపేదలుజీవించేగిరిజన కాలనీలకుసామాజికభవనాన్ని నిర్మించికాలనీకి మౌలిక వసతులు కల్పించాలని జిల్లాఎస్సీఎస్టీ అట్రాసిటీమానిటరింగ్ కమిటీ మాజీసభ్యులు ముడిగండ్ల మాలకొండరెడ్డి జిల్లాకలెక్టర్‌ను కోరినట్లు ఒక ప్రకటనలోతెలిపాడు. ముఖ్యంగాసమాజానికి,అభివృద్ధికి దూరంగానివసిస్తున్ననిరుపేద గిరిజనులను జిల్లా ఐటీడీఏప్రాజెక్టు నూతన పిఓ,జిల్లాకలెక్టర్ గిరిజన కాలనీలను సందర్శించి, వారి అభ్యున్నతికి నిరంతరంకృషి చేయాలని కోరారు.ముఖ్యంగా పార్లమెంటుసభ్యులువేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిఎంపీ నిధులతోప్రతి గిరిజన కాలనీలో సామాజిక భవనాన్నినిర్మిస్తునారని, సాంఘికంగా,సామాజికంగా సాంస్కృతికఅభివృద్ధి చేసేందుకు ఈసామాజికభవనాలుఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. దానికి నెల్లూరుఎంపీతోపాటుమిగిలిన ప్రజాప్రతినిధులుకూడా,గిరిజన ప్రతినిధులకు, గిరిజన ప్రజానీకానికి గిరిజనసంక్షేమపథకాలుపై అవగాహనపెంపొందించివారి అభ్యున్నతికి పాటుపడాలని కోరారు.

ఆరోగ్య సిబ్బంది సమస్యల పరిష్కరించాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు : కేంద్ర ప్రభుత్వం పదకమైన నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ క్రింద గ్రామీణ ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఎం ఎల్ హెచ్ పి లుగత 10 రోజులుగా సమ్మె చేస్తున్నారు. వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలనిమంగళవారం పీహెచ్సీ వద్ద ఆందోళన దిగారు. వారి డిమాండ్స్ సాధించేందుకు చేస్తున్న నిరసనలో భాగంగా సమస్యలు ఏకరువు పెట్టారు. ఎంఎల్‌హెచ్‌పిలుమాట్లాడుతూ ఏఎన్ఎంలు పదోతరగతి చదువులు పైన సూపర్వైజర్స్, హెచ్ ఈ ఓజీత బత్యాలు ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ఎంఎల్‌హెచ్ పి వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల నుంచి నిరసన ప్రదర్శనలు చేస్తున్నామన్నారు. ఈరోజు పి హెచ్ సి లో జరుగుతున్న ఆశ డే కార్యక్రమం సందర్భంగా ఫీల్డ్ స్టాప్ అందరు వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన తెలిపారు. ఆషాలు, ఏఎన్ఎం ల సహకారంతోనే వారి ఉద్యోగ భాద్యతలు నిర్వర్తించేవారని విమర్శించారు. కార్యక్రమంలో హెచ్ఇఓ. శాస్త్రి, పిహెచ్ఎన్. ఉష, హెచ్ ఎస్.కృష్ణంరాజు, హెచ్‌వివిఎస్. నిర్మల, ప్రమీల, ఆరోగ్య సహాయకులు బాలకృష్ణ, ఏఎన్ఎంలు, ఆషాలు పాల్గొన్నారు.

ఘనంగా మేదరమెట్ల మణిదీప్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కావలి :భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ అధ్యక్షతన భారతీయ జనతా కావలి యువ మోర్చా ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల మణిదీప్ జన్మదిన వేడుకలను కావలి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మేదరమెట్ల మణిదీప్ ను దుశ్శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి కూరాకుల సవీంద్ర, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షుడు తూమాటి తిరుపతి స్వామి, పట్టణ కార్యదర్శి మట్ట మల్లికార్జున, మైనార్టీ మోర్చ అధ్యక్షుడు షేక్ మస్తాన్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కటకం మనోజ్ కుమార్, ఇన్నమూరి సుబ్రహ్మణ్యం, సుభాష్ , డెవండ్ల రాకేష్ ,శీను, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసి డైరెక్టర్ బోలాశీనుకు సన్మానం

విశాలాంధ్ర-మనుబోలు:ఏఎంసి డైరెక్టర్ గా బోలా శీను ఎన్నికైనశుభ సందర్భంగా...బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఆర్టీసీ రీజనల్ చైర్మన్ శ్రీ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు సీపారెడ్డి వంశీధర్ రెడ్డి బోలా శీనును సన్మానించారు.ఈ శుభ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పార్టీలో దేశం కోసం ధర్మం కోసం ప్రజాసేవ చేసేవారికి మరియు బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేసే వారికి తమ పార్టీలో పార్టీ బాధ్యతలు కానీ నామినేటెడ్ పదవులు గాని సముచిత స్థానం ఉంటుంది బోలా శీను గత 30 ఏళ్లనుండి ప్రజా సమస్యల కొరకు పరిష్కార దిశగా పోరాటం చేస్తూ బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తుంటారు శీను ఇలాంటి ఎన్నో ఉన్నతమైన పదవులు బాధ్యతలు అధిరోహించాలని కోరుకుంటున్నాము.

స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర బీట్ ది హీట్ కార్యక్రమం

విశాలాంధ్ర-కావలి : స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర "బీట్ ది హీట్ కార్యక్రమంలో భాగంగా ఎంల్ఏ కమీషనర్‌కి ఆదేశాల మేరకు పట్టణంలోని ఏపిఎస్ఆర్‌టిసి గ్యారేజ్‌లోని కార్మికులకు వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియపరచి వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది సదరు కార్యక్రమంలో డిపో మేనేజర్ అందలి సిబ్బంది, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరి సెక్రటరీలు,మేస్త్రీలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ABCL-STSL)వారి సూచనలుమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నెల్లూరు సిటీ, పొదలకూరు రోడ్డు, లేక్‌వ్యూ కాలనీ, 10 వ వీధి, డోర్.నెం.25-3-560 కాపురస్తులు శిగరం బాలాజీ బాబు, S/o.లేటు వెంకటేశ్వర్లు గారు ది.27-12-2024న నెల్లూరు యస్.ఆర్.ఓ ద్వారా శెటిల్‌మెంట్ యస్.ఆర్.ఓ. నెం. 33506/2024గా బేతిరెడ్డి వెంకట రమణమ్మ గారి వద్ద నుండి శెటిల్‌మెంట్ దస్తావేజు పొంది సర్వహక్కులతో అనుభవించుచూ ఋణంకొరకు నాక్లయింటును సంప్రదించినారు.దిగువ షెడ్యూలు ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం. 1250/1996 యస్.ఆర్.ఓ.నెల్లూరు గల దస్తావేజు పోయినదని, సదరు విషయమై ది.29-04-2025న నెల్లూరు-2 అర్బన్ పోలీసు వారికి ఫిర్యాదుచేసి (మీ సేవ అప్లికేషన్ నెం. MLD012500 522833) యున్నానని చెప్పియున్నారు.కావున దిగువ షెడ్యూలు ఆస్తిపైగాని, పోయిన లింకు దస్తావేజు పై గానీ ఎవరికైనా ఏవిధమైన ఆక్షేపణలు, కోర్టు జప్తులు, తనఖాలు, ఇతర అగ్రిమెంట్లు, క్లయిములు వగైరాలు వున్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి 7రోజులలోగా నాకు గాని, నాక్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారములతో తెలియ జేయగలరు. గడువులోగా ఎటువంటి క్లయిములు వగైరా రాని యెడల నిష్పేచి ఆస్తులుగా భావించి నా క్లయింటు ఋణం మంజూరు చేయుదురని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తులని గాని, నా క్లయింటు హక్కులను గాని బైండ్‌చేయజాలవు.

షెడ్యూలు:శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ యిలాకా, నెల్లూరు సబ్-రిజిస్ట్రారులో చేరిన, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్‌లో చేరిన, నెల్లూరు బిట్-1, లేక్ వ్యూ కాలని సర్వే నెం.2006రు భూమిని యిండ్ల ప్లాట్లుగా లే-అవుట్ చేయబడిన ప్లాను దాఖలా ప్లాట్లులో నెం.101-Aరు ప్లాటు, మునిసిపల్ వార్డు నెం. 25-1రు, డోరు నెం.992రు గల విస్తీర్ణం 16 1/2 అంకణములు లేక 132 చదరపు గజములు స్థలము, యిందులోని పాత డోరు నెం.25-2-435రు, ప్రస్తుత మునిసిపల్ పన్నురశీదు ప్రకారం డోరు నెం. 25-3-992రుకు సంబంధించిన అసెస్‌మెంట్ నెం.1031042114రు గల ఆర్.సి.సి. మిద్దెయిల్లు వగైరాలకు హద్దులు:**తూర్పు :** లే-అవుట్ రోడ్డు,**దక్షిణం:**ఈ యింటి తాలూకు స్వంత ప్రహరీగోడ వెంబడి నారిబోయిన అనిల్ కుమార్ గారి యిల్లు, స్థలం,**పడమర:**మల్లి శ్రీనివాసులు గారి యిల్లు,**ఉత్తరం:** ఈ యింటి తాలూకు స్వంత ప్రహరీగోడ వెంబడి ఉమ్మడి సందు దారి.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, శ్రీ సాయి వెంకట్ రెసిడెన్సీ, ప్లాట్ నెం. FF-2,
ప్రతాప్ హాస్పిటల్ ప్రక్క రోడ్డు,, మహానాడు రోడ్డు,
విజయవాడ. సెల్: 9441249798

విజయవాడ, తేది: 06-05-2025

విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు :ఎంపిడిఓ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపిడిఓ నరేంద్ర దేవ్ అన్నారు.మంగళవారం మండలంలోని నేకునాంపురం సచివాలయంను ఎంపిడిఓ నరేంద్ర దేవ్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు పట్టికను పలు రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సచివాలయంలో అందాల్సిన సేవలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా సిబ్బంది కృషి చేయాలనిఅన్నారు.సిబ్బంది సచివాలయంలో ఉండి ప్రజలకు సేవచేయాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వేలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గండూరుపల్లి ఎస్టీ కాలానీలో కిషోర్ వికాసం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని వెపినాపి సెక్టార్ పరిధిలోని గండూరుపల్లి ఎస్టి కాలనిలోని అంగన్వాడి కేంద్రంలో కిషోర్ వికాసం- వేసవికాలం సెలవుల్లో భాగంగా సెక్టార్ సూపర్ వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సౌజన్య మాట్లాడుతూ కిషోర్ బాలికలు వ్యక్తిగత శుభ్రతను ఏ విధంగా పాటించాలి, పౌష్టికాహారం, బాల్య వివాహాలు, గుడ్ టచ్,బ్యాడ్ టచ్,గురించి వివరించారు. నెలవారి రుతుక్రమ సమయంలో పడే ఇబ్బందులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వ్యక్తిగత శుభ్రతను తప్పకుండా పాటించాలని లేకపోతే కిషోర్ బాలికలకు ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ కె.అనిత, సూపర్వైజర్ సౌజన్య, అంగన్వాడీ టీచర్ సుమంతమ్మ,కవితా అంకమ్మ, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

కిషోర్ వికాసం అవగాహనా కార్యక్రమం

విశాలాంధ్ర-కందుకూరు:కందుకూరు ప్రాజెక్ట్ అర్బన్ బి సెక్టార్‌లో కోటువారి వీధిలో ఒకటి పదకొండు సచివాలయాలు పరిధిలోని యానాది పాలెం అంగన్వాడీ కేంద్రంలో, సిడిపిఓ కే.షర్మిష్ట ప్రకాశం ఆదేశాల మేరకు, మంగళవారం కిషోర్ వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కిషోర్ బాలి కలకు రుతుక్రమంలో వాడే ఉత్పత్తులు వాటిని పారవేసే పద్ధతులు, రుతు క్రమం, ఆరోగ్యం పరిశుభ్రత, రుతుక్రమం అపోహలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ యల్ .లక్ష్మి దేవి. ఎమ్.ఎస్. కేపి అమృతవాణి, ఆర్ పి బి శుభశ్రీ.ఏఎన్ఎమ్ బి స్రవంతి, అంగన్వాడీ కార్యకర్తలు బి పద్మావతి బి నిర్మల పాల్గొన్నారు.

పిల్లలకు విందు భోజనం ఏర్పాటు :మాజీ కౌన్సిలర్ గంధం

విశాలాంధ్ర-కావలి : నెల్లూరు జిల్లా కావలి పట్టణం ఇందిరా నగర్ నివాసులు మాజీ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులు - రేవతి దంపతుల గార్లు కుమార్తె చిన్నారి గంధం.పూర్ణాంజని పుట్టినరోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో దాత గంధం ప్రసన్నాంజనేయులు , బాలు క్రియేషన్స్ నిర్వాహకులు బాలు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని విద్యార్థులకు భోజనం పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేటి దాతలు గంధం ప్రసన్నాంజనేయులు - రేవతి దంపతుల సంయుక్త సేవా సంస్థను స్థాపించినప్పటి నుంచి నేటి వరకూ సంస్థ సభ్యులుగా ఉంటూ పేదలకు అనేక రకాలైన సేవలందిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఎంతో మందికి తన రక్తం ద్వారా ప్రాణ దానం చేశారని తెలిపారు.దీనిలో భాగంగానే నేడు వారి కుమార్తె చిన్నారి గంధం.పూర్ణాంజని పుట్టినరోజుని పురస్కరించుకుని సంయుక్త సేవా సంస్థ కార్యాల యంలో చదువుకుంటున్న విద్యార్థులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా చిన్నారి గంధం పూర్ణాంజనికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆ భగవంతుడు చిన్నారికి మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

దివ్యాంగ కుటుంబానికి రైస్‌తో సహా నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేత

విశాలాంధ్ర-కావలి : దివ్యాంగ కుటుంబానికి రైస్‌తో సహా నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. హ్యాపీ సేవా సంస్థ ఉపాధ్యక్షుడు విజయ్. దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణ ఇందిరానగర్ 22 వ వార్డు లో నివాసం ఉంటున్న కసుకుర్తి. ప్రతాప్ అనే దివ్యాంగ కుటుంబానికి రైస్ బ్యాగ్ తో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు.ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా మాట్లాడుతూ కసుకుర్తి. ప్రతాప్ సతీమణి కసుకుర్తి. లలిత కు ఇటీవల ఫీట్స్ వచ్చి నెల్లూరు గవర్నమెంట్ హాస్పెటల్ నందు చేరి 20 రోజులు చికిత్స పొంది ఇంటికి చేరుకున్నాక వారిపరిస్థితి పలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని వెంటనే హ్యాపీ సేవా సంస్థ ఆకుటుంబానికి అన్నివిధాలుగా అండగా నిలుస్తుందన్నారు.ఈ రోజు హ్యాపీ సేవా

సంస్థ ఉపాధ్యక్షుడు విజయ్ దాత్రుత్వం ఎంతో అభినందనీయం అని సంస్థ సభ్యులందరు ఇదే విధం గా సాయమందించాలని ప్రార్థించే పెదవులకన్నా - సాయం చేసే చేతులు మిన్న అని ప్రతి ఒక్కరు సేవా దృక్పదాన్ని కలిగివుండాలన్నారు.తదుపరి విజయ్ కు హ్యాపీ సేవా సంస్థ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా, ఉపాధ్యక్షులు విజయ్. దేవరకొండ, సంస్థ సలహాదారులు చెవూరు. ప్రభయ్య,భరత్, సంజయ్ తదితరులు ఉన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల సమావేశం

విశాలాంధ్ర-గుడ్లూరు : గుడ్లూరులోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల సమావేశం వైద్యాధికారి సాయి ప్రియాంక ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సాయి ప్రియాంక మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాలంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఆశా కార్యకర్తలు ఓఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎండ తీవ్రత కలిగిన ప్రజలకు అందివ్వాలని, ఉదయం, సాయంత్రం మాత్రమే బయటకు వెళ్లాలన్నారు. డీహైడ్రేషన్‌కు గురికాకుండా , వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు ఈ విషయం గురించి అవగాహన కల్పించాలని కోరారు.పేషంట్స్‌కు వడదెబ్బ ప్రభావం ఎక్కువ ఉంటే వారిని వెంటనే పీహెచ్ నకు తరలించాలని సిబ్బందికి ముఖ్య సూచనలు చేశారు. కీటక జనిత వ్యాధులు మలేరియా, డెంగ్యూ, డయేరియా వ్యాధులు ప్రజలకు సోకకుండా చూడాలని, ప్రజలను ఈ విషయాన్ని గురించి మరింత అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాస్కరరావు, హెచ్ఈవో ఆరిఫ్, పీహెచ్ఎన్ వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

ఆర్టీసి ఉద్యోగుల సమస్యలపై ఎంఆర్ఓకి వినతి

విశాలాంధ్ర- రాపూరు: రాపూరులోని ఏపి ఎస్ ఆర్టీసి డిపో ఎన్ఎంయుఏ డిపో కార్యదర్శి ఏవి రమణయ్య ఉద్యోగులతో కలిసి తాహసిల్దార్ కార్యాలయంలో ఆర్టీసి ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేసారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూరాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం రాష్ట్ర కమిటి ఆర్టీసి ఉద్యోగుల సమస్యలపై 4నెలల క్రితం యాజమాన్యానికి మెమోరాండం ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికి 4 దశలుగా నిరసన తెలియజేసినప్పటికి యాజమాన్యం పట్టించుకోలేదన్నారు. కాబట్టి అధికారుల ద్వారానైనా ప్రభుత్వానికి తెలియజేయాలని ఎంఆర్ఓకి వినతి పత్రాన్ని అందజేశామన్నారు. ఈ కార్యక్రమం లో సి సి ఎస్ డెలిగేట్ ఎస్ కె నిస్సార్ అహ్మద్ ఏ వి బాబు, డివి రామిరెడ్డి, డీ.ఆనందరావు, ఎంఎంఎస్ రావు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల సమావేశం

విశాలాంధ్ర-కలువాయి :కలువాయి మండలంలోని కుల్లూరు ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో మంగళవారం రోజు ఆషాడే సందర్భంగా డాక్టర్ అన్వర్ భాష ఆశా కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త వేసవికాలం కాబట్టి ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోవాలని, ఎవరైనా వడదెబ్బ తగిలిన, వారికి ఓఆర్ఎస్ ద్రావణం అందించాలని, మొదలైన సూచనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో, సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ పెంచలయ్య, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

కిశోరి వికాసం.. బాలికల భవిష్యత్తకు పునాది : సీడీపీఓ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : కిశోరి వికాసం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది అని సీడీపీఓ శర్మిష్ట అన్నారు. మంగళవారం వలెటి వారిపాలెం మండలంలో సీడీపీఓ శర్మిష్ట అధ్యక్షతన కిశోరి వికాసం సమ్మర్ క్యాంప్‌లో భాగంగా బడేవారిపాలెం, నూఖవరం గ్రామాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా 11నుండి 18 సంవత్సరాల బాలికలకు కౌమార దశలో వున్న వారి కోసం ఈ రోజు సెషన్ ఋతుశ్రావం సమయంలో పరిశుభ్రత, ఆరోగ్యం మరియు శ్రేయస్సు, ఐరన్, ప్రోటీన్ సమృద్ధిగా వున్న ఆహరం తీసుకోవాలని తేలికపాటి వ్యాయామం, యోగా చేయాలన్నారు. అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శర్మిష్ట, సూపెర్వైజర్ సునీత, యఎస్ కెలు మృధుల, సుమలత ఏఎన్‌యం లావణ్య,అనిత, ఆశా లు, అంగన్వాడీ కార్యకర్తలు రమ, ధనలక్ష్మి గ్రామస్థులు పాల్గొన్నారు

కిషోర్ వికాసం, వేసవి కాలంలో జాగ్రత్తలు

విశాలాంధ్ర-గుడ్లూరు : కిషోర్ వికాసం- వేసవి కాలం సెలవుల్లో భాగంగా గుడ్లూరు మండలంలోని గుడ్లూరు సెక్టార్ టు లోని రాళ్లపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కామేశ్వరి మాట్లాడుతూ కిషోర్ బాలికలు వ్యక్తిగత శుభ్రతను ఏ విధంగా పాటించాలన్నారు. వారు నెలవారి రుతుక్రమ సమయంలో పడే ఇబ్బందులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఋతుక్రమ సమయాలలో కాటన్ గుడ్డలను ఉపయోగించాలని వాటిని తిరిగి వాడేవారు శుభ్రపరచుకొని వాడాలని వ్యక్తిగత శుభ్రతను తప్పకుండా పాటించాలని తెలిపారు. లేకపోతే కిషోర్ బాలికలకు ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలు మెండుగా ఉంటాయని. కిషోర్ బాలికలకు సూచనలు చేశారు. అలాగే కౌమార దశలో ఉన్నవారికి కూడా నెలవారి ఋత క్రమ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వ్యక్తిగత శుభ్రతను. అలాగే ఆ సమయంలో దుర్వాసన రాకుండా క్రమం తప్పకుండా స్నానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కామేశ్వరి, అంగన్వాడీ టీచర్ గీత, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

కిశోర బాలికలకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర -మనుబోలు:బద్దెల్(టు) అంగన్వాడి సెంటర్లో కిషోర్ బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సూపర్వైజర్ రమణమ్మ మాట్లాడుతూ తల్లులకు కిశోర బాలికలకు బాల్య వివాహాల గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ప్రతి అమ్మాయి అబ్బాయి చదువుకోవాలని అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికు 21 సంవత్సరం వచ్చిన తరువాత మాత్రమే వివాహం చేసుకోవాలని సూచించారు. కిషోర్ బాలికలు న్యూట్రిన్ గురించి అదే విధంగా ఎండలు ఎక్కువగా ఉన్నందున బాగా నీళ్లు తాగాలని సూచనలు చేశారు. అంగన్వాడీ వర్కర్లు: రాధా, ఉమామహేశ్వరి, దొరసానమ్మ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సమస్యలకు పరిష్కారం : జనసేన హామీ

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం బద్వేల్ రోడ్డు సమీపంలో ఉన్న గిరిజన సంగమేశ్వర కాలనీ నందు మంగళవారం పర్యటించి గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రవక్త ప్రజల కోసం పేద గిరిజనుల కోసం వాళ్ల సమస్యలను పరిష్కరించడం కోసం ఎప్పుడు అందుబాటులో ఉంటుంది.అందులో భాగంగా సంగమేశ్వర గిరిజన కాలనీ నందు కొంతమందికి ఇళ్ల పట్టాలు లేవు అనితెలిపారు. అదేవిధంగా ఒక కిడ్నీ బాధితుడు మంచం లోనే ఉండడం ఇక్కడ నివాసం ఉంటున్న పిల్లలు స్కూల్ కి వెళ్లాలంటే మనుబోలు కి బాడుగ ఆటోలో వెళ్లే పరిస్థితి దీనిపైన కూడా మాకు కొంత ఊరట కల్పించండి అని చెప్పి చెప్పడం జరిగింది. వారికి ఇళ్ల పట్టాల విషయం మంచం లో ఉన్న కిడ్నీ బాధితులకు గురించి మంచి వైద్యం అందించే విధంగా మిగిలిన పిల్లలకు సంబంధించి ఆటో ఫెసిలిటీ గురించి ఇవన్నీ కూడా స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాళ్ళ సమస్యలను వదిలి స్థాయిలో పరిష్కరించే దానికి మావంతమైన కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా సర్వేపల్లి నియోజకవర్గంలోని 117 పంచాయతీల్లో ఉన్న పేద గిరిజనులకి విద్యా వైద్యం నివాసం లాంటి విషయాలలో కూటమి ప్రభుత్వం ముందుండి పని చేస్తుందని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పోట్లూరు సుబ్రహ్మణ్యం ,స్థానిక మనుబోలు మండల నాయకులు కంటే సుధాకర్, గండు ఆనంద్, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై అక్రమ కేసులను ఖండించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-కావలి : కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కొత్త సంస్కృతికి నాంది పలుకుతున్నారని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆరోపించారు. జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించి వారిని రిమాండ్‌కు తరలించడం బాధాకరమని ఆయన అన్నారు. బెంగళూరు నుంచి ఫోన్‌లో వైసీపీ నేతల మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గతంలో కావలిని పాలించిన ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా ఇటువంటి చర్యలకు పాల్పడలేదని ప్రతాప్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. ఇలాంటి అక్రమ కేసులకు తాము భయపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. తన కోసం పోలీసులు వెతకాల్సిన అవసరం లేదని, జిల్లా ఎస్పీ కానీ, డీఎస్పీ కానీ ఫోన్ చేసి అరెస్ట్ చేయమని చెబితే తాను సిద్ధంగా ఉన్నానని ఆయన తేల్చి చెప్పారు.ఏ విషయం ఉన్నా పోలీసులు తేల్చుకోవాలని ఆయన అన్నారు.అయితే, ఇలాంటి చర్యలకు ప్రతిచర్యలు ఖచ్చితంగా ఉంటాయని, వడ్డీతో సహా చెల్లిస్తామని ఆయన హెచ్చరించారు. మీడియాపై కేసులు పెట్టడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడితో సమానమని ఆయన అభివర్ణించారు.ఎమ్మెల్యే పక్కన ఉండే వ్యక్తులు గతంలో ఎక్కడ ఉన్నారో తెలుసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలం, బ్రాహ్మణపల్లి సమీపంలో అదుపుతప్పి పడిపోయిన ద్విచక్ర వాహనం,వాహనం నడుపుతున్న వ్యక్తి కి తీవ్ర గాయాలు కావడం తో కలువాయి లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలింపుక్షతగాత్రునిది కుల్లూరు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన వెంకట రమణ గా గుర్తింపు క్షతగాత్రున్ని మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్సులో పొదలకూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.

సమయపాలనలో
అధికారుల పర్యవేక్షణా లోపం.. సచివాలయాలకు శాపం

విశాలాంధ్ర - ఉలవపాడు :మండల పరిధిలోని సచివాలయాల పనితీరు రోజురోజుకు అస్తవ్యస్తంగా మారుతున్న నేపథ్యంలో మండల పరిధిలోని వీరేపల్లి సచివాలయం నూతన కార్యదర్శి వచ్చిన నాటి నుండి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తూ సమయానికి సచివాలయ తాళాలు కూడా తెరవకపోవడం పలు విమర్శలు సాగిస్తుంది అక్కడ ప్రజలే వీరి స్థితిని పరిస్థితిని గమనించి ముక్కున వేలు వేసుకుంటున్నా రు 10 గంటలకు రావలసిన సచివాలయం సిబ్బంది కనీసం 11 గంటలకు కూడా రాకపోవడంతో అక్కడ ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తమలో తామే చర్చించుకుంటున్నారు గతంలో కూడా ఈ సచివాలయం పరిస్థితిపై అనేక కథనాలు వెలువడినప్పటికీ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడ లేదు సిబ్బందిని గాడిలో పెట్టడం లేదు సచివాలయ కార్యదర్శి వారంలో కనీసం మూడు రోజులు కూడా రాకపోవడంతో సిబ్బంది కూడా అదే కోవ లో నడుచుకుంటున్నారు గతంలో డిజిటల్ అసిస్టెంట్ వచ్చి తలుపులు తీసేవారు ఇప్పుడు అసలు ఎవరూ రాకపోవడంతో 11 గంటల వరకు కూడా సచివాలయాలు తలుపులు తెరుసుకోవడం లేదు.సరి కదా ప్రజల సమస్యలపై అక్కడకు వచ్చి మూసిన తలుపులతో చూసి తిరిగి వెళ్ళిపోతున్నారు ఈ విషయంపై పలువురు గ్రామ ప్రజలు పై అధికారులకు విన్నపించుకున్నప్పటికీ వాళ్ళు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ఈ విషయం జిల్లా అధికారులకు కూడా తెలియజేసినప్పటికీ వీరి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. వీరిని ఎలా మార్చాలో ఎవరు మార్చాలో వేచి చూడాల్సిందే.

కూలీల నగదు అవినీతిపై విచారణ

విశాలాంధ్ర-కలువాయి:కలువాయి మండలం బాలాజీ రావు పేట గ్రామానికి చెందిన కాకుమూరి ప్రసన్న కుమార్ రెడ్డి బాలాజీరావు పేట గ్రామంలో బినామీ మస్టర్‌లు వేసి కూలీల, నగదు మేట్ లు ద్వారా డ్రా చేసుకుని అవినీతికి పడుతున్నారు. ఉపాధి పనికి రాని వారి పేర్లు అధికంగా రాసి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు. ప్రవైట్ బ్యాంకుల యాప్‌ల సహాయంతో ఏఈపిఎస్ ద్వారా నగదు కూలీలు వేలిముద్ర ద్వారా డ్రా చేసి అవినీతి పాల్పడుతున్నట్లు ఫిర్యాదులొచ్చాయి. ఈ మేరకు మంగళవారం ఉపాధి హామీ జిల్లా విజిలెన్స్ అధికారి విజయలక్ష్మి బాలాజీ రావు పేట ఉపాధి హామీ కూలీలను విచారించారు. జాబ్ కార్డ్ కలిగిన వారు పనికి వచ్చారా లేదా అని జాబ్ కార్డ్ దారులను విచారించారు.బినామీ మస్టర్ లు వేస్తే కూలీలకు అన్యాయం జరుగుతుంది అని కూలీలకు తెలిపారు. కూలీ నగదు ఎక్కడ నుంచి డ్రా చేస్తున్నారని కూలీలను విచారించారు, ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీడి,గాయత్రీ దేవి, కలువాయి ఏపీఓ సునీల్, టిఎ శ్రీను, బి ఎఫ్ టీ ఏడుకొండలు, కూలీలు పాల్గొన్నారు.

విశ్వనాథ స్వామిని దర్శించుకున్న నాగేంద్రుడు



విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు చెర్లోపల్లి గేటు వద్ద వెలసి ఉన్న శ్రీ కాశీ విశ్వనాథ స్వామిని మంగళవారం తెల్లవారుజామున నాగేంద్రుడు దర్శించుకున్నాడు. ఈ విషయం భక్తులకు తెలియడంతో నాగేంద్రుని దర్శనానికి గుంపులు గుంపులుగా వస్తున్నారు. పూజలు చేస్తున్నారు.ఈ మధ్యకాలంలో అప్పుడప్పుడు వచ్చి విశ్వనాథ స్వామిని దర్శించుకోవడం నాగేంద్రునికి పరిపాటిగా మారింది.

అనుపమకు జూనియర్ వెటర్నరీ అధికారిణిగా పదోన్నతి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : వలేటివారిపాలెం పశువైద్యశాలలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బొప్పరాజు అనుపమకు జూనియర్ వెటర్నరీ అధికారిణిగా పదోన్నతి పొందారు. ఈ మేరకు ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రకాశం జిల్లా సంతనూతల పాడు నియోజకవర్గంలోని మద్దిపాడు మండలం పరిధిలోని కొలచన కోట గ్రామీణపశువైద్యశాలకు బదిలీ అయ్యారు.వలేటివారిపాలెం ఏడిఏ డాక్టర్ కే.బ్రహ్మయ్య, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం ఏడిఏ సిహెచ్ చెన్నకేశవులు, కోవూరు, మాచవరం ఇన్చార్జి డాక్టర్ ఎస్. సుధాకర్, వి ఆర్ కోట పశువైద్యశాల డాక్టర్ వై.శ్రీకాంత్ ,పోకూరు, లింగసముద్రం మండలాల పశువైద్యశాలల ఇన్చార్జి డాక్టర్ పివంశీ, మండలంలోని పశువైద్య సహాయకులు అశోక్, చౌడయ్య, మౌనిక, మహిత, శ్రీమాన్, రమేష్, అభినందనలను తెలియజేశారు.

కావలిలో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-కావలి :హైకోర్టు ఆదేశాలమేరకు కావలి సీనియర్ సివిల్ జడ్జి ఏ.గీతవాణి సూచనలు మేరకు కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో తుమ్మల పెంట రోడ్డు కూడలి అంబేద్కర్ పార్కు వద్ద ఆటో డ్రైవర్స్ దగ్గర న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్, న్యాయ వాది ఇసకల సాయి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ విధి గా లైసెన్సు కలిగి ఉండాలి. తాము నడుపుతున్న ఆటోలకు ఇన్సూరెన్స్ చేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిప రాదని, లైసెన్సు, ఇన్సూరెన్స్ వుంటే ప్రమాదం జరిగి నప్పుడు సదరు ఇన్సూరెన్స్ కంపెనీల పై జిల్లా కోర్టులలో ఎం వి ఓ పి కేసులు వేసుకుని నష్ట పరిహారం పొందవచ్చు అని సాయి ప్రసాద్ ఈ సందర్భంగా అక్కడ ఉన్న ఆటో డ్రైవర్స్ కు పప్రయాణికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ మెంబర్ యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ పేదలకు ఉచితంగా న్యాయ సహాయం లోక్అదాలత్ ద్వారా పొంద వచ్చునని, ఆటోలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్, ప్రయాణికులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నష్టాల్లో ఆర్టీసి-జోనల్ చైర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు ఆర్టీ సిడిపో పరిసరాలను పరిశీలిస్తున్న సన్నపు రెడ్డి పెంచలరెడ్డి,గత ప్రభు త్వం ఏపీఎస్ఆర్టీసీ పై నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల నేడు ఆర్టీసీ అప్పుల ఊబిలో కూరుకు పోవడా నికి కారణమైందని ఏపీఎస్ ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆర్టీసీ జోనల్ చైర్మన్ రాపూరు ఆర్టీసీ గ్యారేజ్, బస్టాండ్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాపూరు డిపోలోని ప్రయాణికుల, కార్మికుల సమస్యలను బోర్డు మీటింగులో చర్చించడం జరుగుతుందన్నారు. రాపూరు నుంచి శ్రీశైలం, చెన్నై లకు వీలైనంత త్వరగా బస్సులను ఏర్పాటు చేయడానికి నా వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లు గుంతల మయం కావడంతో ఆర్టీసీ బస్సులు మరమ్మతులకు గురి కావడంతో ప్రయాణీకులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా యుద్ధ ప్రాతిపదికన రోడ్లకు మర మ్మత్తులు చేపట్టి ఆర్టీసీ ద్వారా సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ప్రయాణికులకు అందించడమే కాకుండా, సంవత్సర కాలంలో కొత్తగా 2000 బస్సులను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినప్పటి నుంచి కొత్తగా రిక్రూట్మెంట్ చేపట్టకపోవడంతో ఉద్యోగుల కొరత ఏర్పడిందన్నారు.ఆర్టీసీ ఆస్తులను వైసీపీ ప్రభుత్వం కుదవ పెట్టి రుణాలను తీసుకోవడం ద్వారా సంస్థ అభివృద్ధి చెందకుండా నిర్లక్ష్యానికి గురి కావడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయ సహ కారాలతో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన లతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఎలక్ట్రి కల్ బస్సులను ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. ఏపీఎస్ ఆర్టీసీలోని సమస్యలను పరిష్కరించి, ఆర్టీసీలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చి, ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే తగు ప్రణాళికలను రూపొందించి అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు. వీరి వెంట డిపో మేనేజర్ వై.అనిల్ కుమార్, నాయకుడు గాలి. అంక బాబు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల్లో మద్యం పట్టివేత

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలో మంగళవారం ఇందుకూరుపేట ఎక్సైజ్ చేసిన పోలీసులు మండలంలో కొలుచోట్ల దాడులు నిర్వహించారు.ఎక్సైజ్ పోలీసులు వేరువేరు చోట్ల చేసిన దాడుల్లో 92 మద్యం బాటిల్స్‌ను స్వాదీనం చేసుకున్నారు .ఎక్సైజ్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి . మండలంలోని నారీకేలపల్లి పంచాయతీసుబ్బారెడ్డి పాలెం ప్రాథమిక పాఠశాల సమీపంలో తిన్నెలపూడి రత్నమ్మ నుంచి 49 క్వార్టర్ బాటిళ్లు పట్టుకున్నారు. అలాగే బావి తోపు గ్రామంలో తంబి సుబ్రహ్మణ్యం దగ్గర 43 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న వీరిద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.